డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వానం

తన మనవడి వివాహానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమూద్‌అలీ దంపతులు. చిత్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ తదితరులు

మైటోకాండ్రియా పనితీరుపై ప్రొటీన్స్ ప్రభావం

సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఒకే తరహా ప్రొటీన్ కణజాలం ఒకేలా పనిచేసినప్పటికీ, మైటోకాండ్రియాలోని ప్రొటీన్ పనితీరును అందులో ఉన్న లిపిడ్స్ ప్రభావం చూపుతాయని సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడయింది. సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీలో డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు నేచర్ కమ్యూనికేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మొక్కలు, జంతువుల్లో శ్వాస క్రియలో మైటోకాండ్రియా కణాల లోపల ఉన్న పొరల్లో రసాయన ప్రక్రియ జరుగుతుంది. ఇది జీవుల మనుగడకు కీలకం. మైటోకాండ్రియా లోపలి పొరల్లో కీలకమైన కార్డియోలిపిన్ పరిశీలించిగా నిర్మాణాల్లో తేడాలను గుర్తించారు. ఈ విభిన్న కార్డియో లిపిన్‌లు వివిధ రకాల కణాలు వేర్వేరు పరిస్థితుల్లో మనుగడ సాగించేందుకు సహకరిస్తాయని డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి బృందం పరిశోధనల్లో తేలింది.



బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

మాదిగ అమరుల త్యాగాల మీద మందకృష్ణ భోగాలు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగాల పునాదుల మీదనే మందకృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పరామర్శించలేదని విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో.. వర్గీకరణ ఉద్యమ అమరుల కుటుంబసభ్యులు మునుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమోది కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అగ్రకుల నేతల ఇళ్లలో పెళ్ళిళ్లు, చావులకు వెళ్లే సమయం ఉన్న మందకృష్ణకు అమరుల కుటుంబాలను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఆయన బీజేపీతో కుమ్మక్కై ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలు కాకుండా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో అమరుల సంస్మరణ కార్యక్రమం, మార్చి 19న హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ రోల్ మోడల్



జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్లను పంపిణీ చేస్తున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్లశాఖ రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు చైర్మన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)లో భాగంగా శుక్రవారం చంచల్‌గూడలోని సీకా హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జైళ్లకు రూ.2కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐసీజేఎస్ వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్‌లో ప్రధాన స్తంభాలైన పోలీస్, కోర్టులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోర్సెనిక్ ల్యాబ్‌ల డేటాబేస్‌లను డిజిటల్‌గా లింక్ చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని అన్నారు. డిజిటలైజేషన్‌లో పోలీస్, జైళ్లశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని కొనియాడారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ జైళ్లలో నూతన టెక్నాలజీ వినియోగంపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా జైళ్ల డీజీ, ఐజీల సదస్సులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజేష్, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు నవాబ్ శివకుమార్ గౌడ్, రామచందర్, కళాసాగర్, సంతోష్‌రాయ్, లక్ష్మీశ్రీనాథ్, వెంకటేశం, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర, జిల్లా, సబ్ జైలు అధికారులకు హైటెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.



ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్

ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని లామాకాన్‌లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్, క్వీర్ వ్యక్తుల హక్కుల మీద చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి, సీనియర్ నటుడు ఎల్‌బీ శ్రీరాం, సీనియర్ జర్నలిస్టు ప్రేమమాలినితో పాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రచయితలు పాల్గొని వివిధ అంశాలపై సంభాషించారు.



ఆస్‌బెస్టాస్‌కాలనీలో చెత్తకుప్పల్లో కలిసిపోయిన డబ్బాలు



పారుతున్న మురుగు, రోడ్లపై పేరుకుపోయిన చెత్త

పారిశుధ్యం పడక!

పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. కొందరు డబ్బాల్లో చెత్త వేయడం లేదు. వాటి పక్కనే పడేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఈ దారి గుండా వెళ్లే ప్రజలు ముక్కు మూసుకొంటున్నారు. కుక్కలు సైతం చేరి ఆగమాగం చేస్తున్నాయి. దోమలు, ఈగల ఉధృతి పెరిగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు. శేరిలింగంపల్లి .. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న ఆస్‌బెస్టాస్‌కాలనీలో దుస్థితి ఇదీ..



కాలనీ ప్రధానరోడ్డు పక్కనే పడేసిన చెత్త

- చెత్తను డబ్బాల్లో వేయని పలువురు ..
- వెదజల్లుతున్న దుర్వాసన
- విజృంభిస్తున్న దోమలు, ఈగలు
- జనాలకు రోగాల బెడద
- కుక్కలు చేరి ఆగమాగం చేస్తున్న...
- ఆల్‌బెస్టాస్‌కాలనీలో దుస్థితి ఇదీ..

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆస్‌బెస్టాస్ కాలనీ కమ్యూనిటీ హాల్ పక్కనున్న ఖాళీ స్థలం ఉండగా అక్కడ జీహెచ్‌ఎంసీ అధికారులు చెత్తడబ్బాలు ఏర్పాటు చేశారు. పలువురు కాలనీవాసులు వ్యర్థాలు అందులో వేయకుండా ఇష్టారాజ్యంగా పడేస్తున్నారు. దీంతో ఈ డబ్బాలు కూడా చెత్తలో కలిసిపోయాయి. ప్రధాన రోడ్డులో ఉన్న చెత్త కుప్పలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు దుర్వాసన వెదజల్లుతోంది. ఇంకో వైపు వీధి కుక్కలు చెత్తను చిందర వందరగా చేస్తున్నాయి. ఈ దారి గుండా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాల వెంట పడుతూ చోదకులను హడలెత్తిస్తున్నాయి.

బ్లాక్ బీలో ఉన్న ...

ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీ బ్లాక్-బీలో ఉన్న వీధి మలుపు వద్ద కొందరు చెత్త వేస్తున్నారు. వారి తీరు వల్ల స్థానికంగా ఉంటున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. చెత్త, మురుగు నీరు... రోడ్లపై పారుతుండటంతో దోమలు బెడద రోజురోజుకూ పెరుగుతుందని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తొలగిస్తున్నా.. గానీ ఎవరూ లేని సమయం చూసి కొందరు అదే ప్రాంతంలో చెత్త వేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

కొందరిలో రాని మార్పు

రోడ్లపై వేస్తున్న చెత్తాచెదారం నిల్వలతో దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో జనాలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క శానిటేషన్ అధికారులు రోడ్లపైన చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరిస్తున్నా పలువురిలో ఎంత మాత్రమూ మార్పు రావడం లేదని వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం

రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు వేస్తామని ఇప్పటికే హెచ్చరించాం. ఆస్‌బెస్టాస్ కాలనీలో రోడ్లపై ఉన్న చెత్త పూర్తిగా పరిశుభ్రం చేయిస్తాం. ప్రజల్లో కూడా మార్పు రావాలి. వారి సహకారం ఎంతో అవసరం. చెత్త డబ్బాలు ఏర్పాటు చేశాం. అందులో కాకుండా రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్‌రావు, పారిశుద్ధ్య విభాగం డీఈ కూకట్‌పల్లి

● సుందరీకరణ ఇదేనా?





పచ్చదనం... ఆహ్లాదకర వాతావరణంతో కనువిందు చేస్తుందని ఆశలు కల్పించారు. తీరా పనులు చూస్తే పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఆశలు కాస్తా ఆవిరయ్యాయని స్థానికులు అంటున్నారు.

పట్టణ సుందరీకరణలో భాగంగా సుమారు రూ.2 కోట్లతో నెక్సస్ మాల్ చౌరస్తా నుంచి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో నాలుగు నెలల క్రితం డివైడర్లు నిర్మించారు. ఇరువైపుల రంగులు వేసి అక్కడక్కడ మట్టితో నింపి వదిలేశారు. ప్రస్తుతం రంగులు నెరసిపోయాయి. మధ్యలో చెత్తాచెదారం, చెట్ల కొమ్మలు, బండరాళ్లు దర్శనం ఇస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించినా ప్రయోజనం లేకుండా పోయిందన్న విమర్శలొస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను పూర్తి చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి)



ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న సీఐ నర్సింహ

శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి

బాలానగర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): శాంతియుతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు అన్నారు. ఉపవాస నెల ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో మజీద్, ముస్లిం పెద్దలతో కలిసి ఆయన పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల ప్రజలు బాలానగర్‌లో నివసిస్తూ సామరస్యంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఇదే సామరస్యాన్ని, స్ఫూర్తిని కొనసాగిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ముస్లిం సోదరులకు సూచించారు. నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మజీద్ పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్య వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు రాంనారాయణ్, హాజీమియా, సరళ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్‌లకు జ్ఞాపిక అందజేస్తున్న నర్సింహయాదవ్

సత్తా చాటిన సభ్యులకు సన్మానం

ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రవీంద్రభారతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సత్తాచాటిన సభ్యులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ పీవీ ఎన్‌క్లేవ్ సమతానగర్‌లోని స్నేహ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్రెజంగయ్య, మల్లేష్ యాదవ్, స్నేహ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్, జనరల్ సెక్రటరీ సూర్యప్రకాశ్, సెక్రటరీలు సుధాకర్‌రావు, సత్తయ్య, మోహన్‌రెడ్డి, యాదిరెడ్డి, నాగేశ్వర్‌రావు, విజయ్‌కుమార్, సూర్యప్రకాష్, వంద మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

వైజ్ఞానం.. విజ్ఞానం

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని వక్తలు అన్నారు. శుక్రవారం సైన్స్‌డే సందర్భంగా ఆయా పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. భవిష్యత్ అంతా టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆలోచింపజేయడంతో పాటు ఆకట్టుకున్నాయి.



కేపీహెచ్‌బీకాలనీ : సైన్స్ ఎగ్జిబిషన్‌లో ...



కూకట్‌పల్లి : సైన్స్ పరికరాలను పరిశీలిస్తున్న శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్



ప్రభుత్వ బాలుర పాఠశాలలో సైన్స్ నమూనాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



ఓల్డుబోయినపల్లి: విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలో స్కూలు యాజమాన్యం, విద్యార్థులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శంకర్‌యాదవ్, విద్యార్థులు

డ్రగ్స్‌పై ఉక్కుపాదం : నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ

బాలానగర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువతీ యువకులు డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ పి.శంకర్‌యాదవ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనపై బాలానగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్, తంబాకు, గంజాయి తదితర మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. వీటిని ఎవరైన తీసుకున్న, విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ తీసుకున్న వారిని క్షణాల్లో గుర్తించేలా సాంకేతిక పరమైన అస్త్రాలు, టెస్టులకు కొత్త కిట్లు తయారు చేస్తున్నామన్నారు. అయితే విక్రయాలపై ఏదైనా సమాచారం తెలిస్తే 1098 నంబర్‌లో తెలపాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో డీఎస్పీ ప్రమాణం చేయించారు. నార్కోటిక్స్ బ్యూరో సైబరాబాద్ సీఐ విజయ్‌భాస్కర్, స్కూల్ హెచ్‌ఎం అరుణ్‌జ్యోతి, ఉపాధ్యాయులు, అప్స అక్జోనోబుల్ టీం మెంబర్ లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య



పూజ (ఫైల్)

హైదర్‌నగర్, ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి): ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ ఫేజ్-6లోని ఎస్‌వీఎస్ ఎలిగెంట్ అభిరుచి బృచి అపార్ట్‌మెంట్‌లో బండ్ల పూజ(31), బండ్ల సునీల్ భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూజ ఉరివేసుకొని ఆత్యహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదని వారు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్ ప్రారంభం



హెల్ప్‌డెస్క్‌లో అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలోని పౌరసరఫరా సేవా కేంద్రంలో శుక్రవారం ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. దానిపై ఉన్న సందేహాలను టౌన్‌ప్లానింగ్ అధికారులు నివృత్తి చేస్తారని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అనుమతులు లేని లేఅవుట్‌లను రెగ్యులర్ చేసుకునేందుకు మార్చి 31వ తేదీ వరకు ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మూసాపేట్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్ల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతీ శనివారం పరిష్కార వేదికలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఆస్తి పన్ను పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నారు. పాత, కొత్త బకాయిలను రాబట్టుకునేందుకు డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, భారతి వంశీకృష్ణ ప్రత్యేక దృష్టిసారించారు. గృహ, వ్యాపార, వాణిజ్య సంస్థలకు సంబంధించిన ప్రాపర్టీ టాక్స్‌లో ఉన్న సందేహాలను నివృత్తికి గాను మార్చి నెలలో ప్రతీ శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సర్కిళ్ల కార్యాలయాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

మీనాక్షి నటరాజన్‌కు ఘనస్వాగతం



బాలానగర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను పీసీసీ కూకట్‌పల్లి అధికార ప్రతినిధి సత్యశ్రీరంగం గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు వచ్చిన ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

మీ సేవలు మరువలేం : ఆర్టీసీ డీఎం హరి

ఫతేనగర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మీ సేవలు మరుమలేమని ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల సేవలను డిపో మేనేజర్ (డీఎం) హరి కొనియాడారు. కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్లు సాయిలు, పి. శివకుమార్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కండక్టర్ దంపతులకు శాలువా వేసి పూలమాలలతో సన్మానించారు. . కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, డిపో అధికారులు శ్రీలత, రాజేశ్వరీ, డిపో కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


అలంకారానికేనా..!

- లక్షల రూపాయలు వెచ్చించి చందానగర్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎంలు
- ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

చందానగర్, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బీ, స్వచ్ఛంద సంస్థలు కలిపి వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేశాయి. ఇందులో రూపాయి నాణెం వేస్తే లీటర్ తాగునీరు వస్తుంది. చందానగర్‌లో జనసంచారం ఎక్కువగా ఉండేచోటులో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కటి చందానగర్ మున్సిపల్ కార్యాలయం పక్కన, మరొకటి పీజేఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేశారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చే సందర్శకులు, జాతీయ రహదారిపై రాకపోకలు సాగించేవారి కోసం జాతీయ రహదారివైపు గల గోడకు ఏర్పాటు చేశారు. పీజేఆర్ స్టేడియానికి వచ్చే క్రీడాకారులు, వాకర్స్, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు రోడ్డు వైపున వాటర్ ఏటీఎం ఏర్పాటు చేశారు. కొంతకాలం బాగానే కొనసాగినా తర్వాత అవి నిరుపయోగంగా మారాయి. నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి మూలనపడ్డాయి. ఈ ఏటీఎం ఏర్పాటుకు సుమారు రూ.లక్షల్లో ఖర్చు అయిందని అంటున్నారు. ఏ ఉద్దేశ్యంతో వాటిని ఏర్పాటు చేశారో కానీ అది నేరవేరలేదు. అప్పట్లో రోజువారీగా వేల లీటర్ల నీటిని ఉపయోగించేవారు. అరలీటర్, లీటర్, 5లీటర్ల సామర్థ్యం ఉన్న కుళాయిలను ఏర్పాటు చేశారు. కుళాయిలు తుప్పుపట్టి విరిగిపోయాయి. ఎండలు మండిపోతుండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ఏటీఎంలకు మరమ్మతులు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



చందానగర్ మున్సిపల్ కార్యాలయం పక్కన నిరుపయోగంగా ఉన్న వాటర్ ఏటీఎం


వాటర్ ఏటీఎంలో తుప్పుపట్టి విరిగిపోయిన కుళాయి



అందుబాటులోకి తీసుకురావాలి

గతంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు లక్షలు వెచ్చించి వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. కానీ నిర్వహణ సరిగాలేక ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. వేసవి కాలం సమీపిస్తున్నందున నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలి.

\- డేనియల్‌రాజ్, సోషల్ యాక్టివిస్ట్, శేరిలింగంపల్లి

అధికారులు పట్టించుకోవాలి

వేసవికాలం మొదలయింది. ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. వాటర్ బాటిల్ కొనాలంటే ఇరవై రూపాయలు అవుతుంది. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ బోర్డులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి. నిరుపయోగంగా ఉన్న వాటర్ ఏటీఎంలను అందుబాటులోకి తీసుకురావాలి.

\-రాఘవేంద్రరావు, హుడాకాలనీ



డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానం

తన మనవడి వివాహానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమూద్‌అలీ దంపతులు. చిత్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ తదితరులు

మైటోకాండ్రియా పనితీరుపై ప్రొటీన్స్ ప్రభావం

సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఒకే తరహా ప్రొటీన్ కణజాలం ఒకేలా పనిచేసినప్పటికీ, మైటోకాండ్రియాలోని ప్రొటీన్ పనితీరును అందులో ఉన్న లిపిడ్స్ ప్రభావం చూపుతాయని సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడయింది. సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీలో డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు నేచర్ కమ్యూనికేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మొక్కలు, జంతువుల్లో శ్వాస క్రియలో మైటోకాండ్రియా కణాల లోపల ఉన్న పొరల్లో రసాయన ప్రక్రియ జరుగుతుంది. ఇది జీవుల మనుగడకు కీలకం. మైటోకాండ్రియా లోపలి పొరల్లో కీలకమైన కార్డియోలిపిన్ పరిశీలించగా నిర్మాణాల్లో తేడాలను గుర్తించారు. ఈ విభిన్న కార్డియో లిపిన్‌లు వివిధ రకాల కణాలు వేర్వేరు పరిస్థితుల్లో మనుగడ సాగించేందుకు సహకరిస్తాయని డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి బృందం పరిశోధనల్లో తేలింది.


బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

మాదిగ అమరుల త్యాగాల మీద మందకృష్ణ భోగాలు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగాల పునాదుల మీదనే మందకృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పరామర్శించలేదని విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో.. వర్గీకరణ ఉద్యమ అమరుల కుటుంబసభ్యులు మునుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమోది కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అగ్రకుల నేతల ఇళ్లలో పెళ్ళిళ్లు, చావులకు వెళ్లే సమయం ఉన్న మందకృష్ణకు అమరుల కుటుంబాలను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఆయన బీజేపీతో కుమ్మక్కై ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలు కాకుండా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో అమరుల సంస్మరణ కార్యక్రమం, మార్చి 19న హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ రోల్ మోడల్


జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు ఎలక్ట్రానిక్స్ గ్యాడ్జెట్లను పంపిణీ చేస్తున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్లశాఖ రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు ఛైర్మన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్ అపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్)లో భాగంగా శుక్రవారం చంచల్‌గూడలోని సీకా హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జైళ్లకు రూ.2కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐసీజేఎస్ వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్‌లో ప్రధాన స్తంభాలైన పోలీస్, కోర్టులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ల డేటాబేస్‌లను డిజిటల్‌గా లింక్ చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని అన్నారు. డిజిటలైజేషన్‌లో పోలీస్, జైళ్లశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని కొనియాడారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ జైళ్లలో నూతన టెక్నాలజీ వినియోగంపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా జైళ్ల డీజీ, ఐజీల సదస్సులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజేష్, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు నవాబ్ శివకుమార్ గౌడ్, రామచందర్, కళాసాగర్, సంతోష్‌రాయ్, లక్ష్మీశ్రీనాథ్, వెంకటేశం, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర, జిల్లా, సబ్ జైలు అధికారులకు హైటెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.


ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్

ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని లామాకాన్‌లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్, క్వీర్ వ్యక్తుల హక్కుల మీద చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి, సీనియర్ నటుడు ఎల్‌బీ శ్రీరాం, సీనియర్ జర్నలిస్టు ప్రేమమాలినితో పాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రచయితలు పాల్గొని వివిధ అంశాలపై సంభాషించారు.

దేశరక్షణ రంగంలో రోబోలు


బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రోబోటిక్ ప్రదర్శన

గచ్చిబౌలి, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): బాలయోగి స్టేడియంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనలో రోబోటిక్ ప్రదర్శన స్టాల్స్ ఆహూతులను ఆకట్టుకున్నాయి. దేశ రక్షణలో సైనికులతో పాటు రోబోలు కూడా సైనికులకు సహకరిస్తూ.. మానవుడు వెళ్లలేని ప్రాంతాల్లో కూడా రోబో వెళ్లి శత్రువుల కదలికలను కనిపెడుతుందని డీఆర్‌డీఏ పూణే అధికారులు తెలిపారు. సైనికులకు సామగ్రిని చేరవేయడంలోనూ రోబోలు కీలక పాత్రపోషిస్తున్నాయి. నూతనంగా రోబోలను రక్షణ రంగంలో ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు.

- ప్రదర్శన ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి సభకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. వారంతా సమావేశం జరిగే ఫుట్‌బాల్ ప్రాంగణానికి వెళ్లే దారిలో గంటల తరబడి వేచివుండాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు 40వేల మంది విద్యార్థులు ఈ సభకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం ఆకట్టుకున్నాయి.

వివాహిత ఆత్మహత్య


బండ్ల పూజ

హైదర్‌నగర్, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ ఫేజ్-6లోని ఎస్‌వీఎస్ ఎలిగెంట్ అభిరుచి బృచి అపార్ట్‌మెంట్‌లో బండ్ల పూజ (31), బండ్ల సునీల్ భార్యాభర్తలు ఉంటున్నారు. కాగా శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూజ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


పదవీ విరమణ పొందిన పోలీసులను సత్కరిస్తున్న ఈఓడబ్ల్యు డీసీపీ ప్రసాద్

పదవీ విరమణ పొందిన పోలీసులకు సత్కారం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 5 మంది పోలీసులు పదవీ విరమణ పొందారు. శుక్రవారం గచ్చిబౌలి కమిషనర్ కార్యాలయంలో ఈఓడబ్ల్యు డీసీపీ కె.ప్రసాద్ పదవీ విరమణ పొందిన వారిని అధికారులు శాలువాలతో సత్కరించి, వారికి ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శంషాబాద్ పీఎస్‌లో పనిచేస్తున్న గోన తిరుపతి రావు (ఎస్ఐపీ), సనత్‌నగర్ పీఎస్‌లో అలురాగని అరుణ్ కుమార్, సీఏఆర్‌లో యనమల వెంకటరామయ్య, జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్‌లో వి.రాంచందర్, మైలార్‌దేవ్‌పల్లి పీఎస్‌లో పనిచేస్తున్న మలగాని రాములు పదవీ విరమణ పొందారు. కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్.సీ.నాయక్, మహిళా విభాగం డీసీపీ సృజన కర్ణం, ఏడీసీపీ రవిచంద్రన్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో రాయితీ



జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్

గచ్చిబౌలి, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి జనల్ కార్యాలయం అధికారులు సూచించారు. శుక్రవారం జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. అదనపు డీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, సర్కిల్ ఏసీపీ సాయిబాబా దరఖాస్తు దారులకు అందుబాటులో ఉండి దరఖాస్తు దారుల అనుమానాలు, సమస్యలను నివృత్తి చేస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ, అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు 2020లో రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారంతా అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. వారికి ఫీజులో మార్చి 31లోగా చెల్లించిన వారికి 25శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఎల్ఆర్ఎస్ డెస్క్ ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న సమయంలో ఇచ్చిన ఫోన్‌నెంబర్లకు సమాచారం ఇవ్వడం, ఫోన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయంలోని ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్ 9391869141 సంప్రదించవచ్చని ఆయన అన్నారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరించ బడవని ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అనుమతి లేని మెడికల్ షాప్‌పై అధికారుల దాడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఔషధ నియంత్రణ సంస్థ (డీసీఏ) అనుమతులు లేకుండా షేక్‌పేటలో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్‌లో అధికారులు తనిఖీ చేసి మందుల నిల్వలను సీజ్ చేశారు. గురువారం ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు దాడులు నిర్వహించి యాంటీబయాటిక్స్, అనాల్జెసిక్స్, యాంటీ అల్సర్ తదితర ముప్పై రకాల మందులను అమ్మకం కోసం నిల్వ చేసినట్లు గుర్తించారు. ఈ తనిఖీలో లక్ష రూపాయల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు సంస్థ డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

చెరువులను సుందరీకరించి పరిరక్షిస్తాం : కార్పొరేటర్ శ్రీకాంత్


చెరువును పరిశీలిస్తున్న ఉప్పలపాటి

మియాపూర్, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాథం చెరువు తరహా మిగతా చెరువుల సుందరీకరణ అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్‌లోని గుర్నాథంచెరువు, నాయనమ్మకుంట, రామసముద్రంకుంట, పటేల్‌చెరువు, పెద్దకుడి చెరువు, మీదికుంట చెరువుల సుందరీకరణలో భాగంగా స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను ఫౌండేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు తరహాలోనే మిగతా చెరువుల పునరుద్ధరణతో దశ..దిశ మారుతాయని, శుద్ధజలంతో చెరువులు కళకళలాడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆనంద్ మల్లిగవాడ్, సభ్యులు రామ్, చైతన్య పాల్గొన్నారు.

నేడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

మియాపూర్, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.2.56 కోట్లతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి జడ్పీహెచ్ పాఠశాల, గోపన్‌పల్లి తండాలోని ఎంపీపీఎస్ పాఠశాల, మాదాపూర్ జడ్పీహెచ్ఎస్, చంద్రనాయక్ తండాలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్‌ఎన్‌క్లేవ్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి 11గంటల వరకు పీజేఆర్ రోడ్‌నెంబర్ 1,3,5,7,10,12, లగ్జూరియా అపార్ట్‌మెంట్స్‌లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 1నుంచి 1.30గంటల వరకు శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలో గౌతమీనగర్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ శిల్పాఎన్‌క్లేవ్, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు శాంతినగర్, ఉషోదయ అపార్ట్‌మెంట్స్‌రోడ్, ధర్మపురిటెంపుల్ రోడ్, దీప్తిశ్రీనగర్ రోడ్‌నెంబర్ 14నుంచి 25వరకు, ఆదర్శనగర్, సీబీఆర్ఎస్టేట్స్ దుర్గాహోమ్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

ఉపవాసదీక్ష క్యాలెండర్ ఆవిష్కరణ

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ, ఉపవాస దీక్షల సందర్భంగా భారతీనగర్ డివిజన్ పరిధిలో గల అన్ని మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష సమయం వేళ క్యాలెండర్‌ను డివిజన్ మైనార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నెలరోజుల పాట మైనార్టీలు ఆచరిస్తున్న ఉపవాస దీక్షలు వారి ఏకాగ్రతకు నిదర్శమన్నారు. కార్యక్రమంలో నాయకులు అజీముద్దీన్, యూసఫ్, జావిద్, అద్నాన్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో సైన్స్ దినోత్సవం

గచ్చిబౌలి, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జవహర్ నవోద య విద్యాలయంలో ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందు సైన్స్‌కు సంబంధించిన ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్రం ఆచార్యులు వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌భాస్కర్, వైస్‌ప్రిన్సిపాల్ ఎంఎస్ మిత్రి, అధ్యాపకులు శ్రీనివాసరావు, రామచంద్రు, ఎం.చౌదరి, ఎం.ఆదినారాయణరెడ్డి, ప్రసన్నకుమార్, ఈపీటీఆర్ఐ గచ్చిబౌలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జాతీయ సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న ఫ్రెండ్స్‌వెల్ఫేర్ కన్వీనర్ రామస్వామియాదవ్, ఆచార్యులు వెంకటయ్య

యోగేశ్వరస్వామి ఆలయంలో నిత్యహోమాలు

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బెల్‌టౌన్‌షిప్‌లోగల యోగేశ్వరస్వామి దేవస్థానంలో వారంరోజులపాటు జరిగిన మహాశివరాత్రి మహోత్సవాలు శుక్రవారం జరిగిన ఏకాంతసేవతో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉదయం దేవాలయ ప్రాంగణంలోగల కోనేరులో త్రిశూల స్నానస్థిత నవకలశ స్నాపనం వైభవంగా జరిగింది. పూర్ణాహుతి చేసి శాంతి హోమం చేశారు. అన్నసమారాధన జరగగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. యాగశాలలో నిత్యహోమాలు, పూర్ణాహుతి, ఏకాంతసేవ తదితర విశేష పూజలు నిర్వహించారు.



హెచ్‌సీయూలో నిరసన చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

పోర్టికో కూలిన ఘటనపై హెచ్‌సీయూలో నిరసన

రాయదుర్గం,ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పోర్టికో కూలిపోయిన ఘటనను నిరసిస్తూ హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఇచ్చిన పిలుపుతో విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించారు. తరగతులు బహిష్కరించిన విద్యార్థులంతా ఊరేగింపుగా హెచ్‌సీయూ ప్రధాన ద్వారంకు చేరుకుని, అక్కడ భారీ ఎత్తున గుమిగూడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

పరిపాలన భవనం ఎదుట ఏబీవీపీ ధర్నా

హెచ్‌సీయూలో నూతన భవన పోర్టికో కూలిపోయిన ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఏబీవీపీ హెచ్‌సీయూ శాఖ డిమాండ్ చేసింది. హెచ్‌సీయూ పరిపాలన భవనం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు, సభ్యులు, విద్యార్థులు నినాదాలు చేయడంతో మార్మోగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ హెచ్‌సీయూ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి ఆయుష్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ హెచ్‌సీయూలో జరిగిన ఘటనను ఏబీవీపీ ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



తన మనవడి వివాహానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమూద్ అలీ దంపతులు. చిత్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ తదితరులు

మైటోకాండ్రియా పనితీరుపై ప్రొటీన్స్ ప్రభావం

సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఒకే తరహా ప్రొటీన్ కణజాలం ఒకేలా పనిచేసినప్పటికీ, మైటోకాండ్రియాలోని ప్రొటీన్ పనితీరును అందులో ఉన్న లిపిడ్స్ ప్రభావం చూపుతాయని సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడయింది. సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీలో డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు నేచర్ కమ్యూనికేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మొక్కలు, జంతువుల్లో శ్వాస క్రియలో మైటోకాండ్రియా కణాల లోపల ఉన్న పొరల్లో రసాయన ప్రక్రియ జరుగుతుంది. ఇది జీవుల మనుగడకు కీలకం. మైటోకాండ్రియా లోపలి పొరల్లో కీలకమైన కార్డియోలిపిన్ పరిశీలించిగా నిర్మాణాల్లో తేడాలను గుర్తించారు. ఈ విభిన్న కార్డియో లిపిన్‌లు వివిధ రకాల కణాలు వేర్వేరు పరిస్థితుల్లో మనుగడ సాగించేందుకు సహకరిస్తాయని డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి బృందం పరిశోధనల్లో తేలింది.



బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

మాదిగ అమరుల త్యాగాల మీద మందకృష్ణ భోగాలు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగాల పునాదుల మీదనే మందకృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పరామర్శించలేదని విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో.. వర్గీకరణ ఉద్యమ అమరుల కుటుంబసభ్యులు మునుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమోది కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అగ్రకుల నేతల ఇళ్లలో పెళ్లిళ్లు, చావులకు వెళ్లే సమయం ఉన్న మందకృష్ణకు అమరుల కుటుంబాలను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఆయన బీజేపీతో కుమ్మక్కై ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలు కాకుండా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో అమరుల సంస్మరణ కార్యక్రమం, మార్చి 19న హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ రోల్ మోడల్



జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్లను పంపిణీ చేస్తున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్లశాఖ రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు చైర్మన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్ అపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)లో భాగంగా శుక్రవారం చంచల్‌గూడలోని సీకా హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జైళ్లకు రూ.2 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐసీజేఎస్ వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్‌లో ప్రధాన స్తంభాలైన పోలీస్, కోర్టులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోర్సెనిక్ ల్యాబ్‌ల డేటాబేస్‌లను డిజిటల్‌గా లింక్ చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని అన్నారు. డిజిటలైజేషన్‌లో పోలీస్, జైళ్లశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని కొనియాడారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ జైళ్లలో నూతన టెక్నాలజీ వినియోగంపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా జైళ్ల డీజీ, ఐజీల సదస్సులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజేష్, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు నవాబ్ శివకుమార్ గౌడ్, రామచందర్, కళాసాగర్, సంతోష్‌రాయ్, లక్ష్మీశ్రీనాథ్, వెంకటేశం, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర, జిల్లా, సబ్ జైలు అధికారులకు హైటెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.



ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని లామాకాన్‌లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్ క్వీర్ వ్యక్తుల హక్కుల మీద చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి, సీనియర్ నటుడు ఎల్‌బీ శ్రీరాం, సీనియర్ జర్నలిస్టు ప్రేమమాలినితో పాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రచయితలు పాల్గొని వివిధ అంశాలపై సంభాషించారు.

ఆస్తిపన్ను టార్గెట్‌ను పూర్తిచేస్తాం

- ఇప్పటికే 84.16 శాతం వసూలు
- కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు, సిబ్బంది ఆస్తిపన్ను వసూళ్లలో దూకుడు పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరం 2025-26కు సంబంధించిన పన్నులను మార్చి 31వ తేదీ లోపు ప్రజలు చెల్లించాల్సి ఉంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల నాలుగు డివిజన్‌లుండగా 42811 ఆస్తిపన్ను వసూలు చేసే సముదాయాలు ఉన్నాయి. వ్యాపార సముదాయాలతో పాటు పరిశ్రమలు, నివాసాలు వీరి పరిధిలోకి వస్తాయి. ఈ యేడాది ఉన్నతాధికారులు రూ.54.36 కోట్ల ఆస్తి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఉప కమిషనర్ నర్సింహ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 27వ తేదీ వరకు అనగా మరో నెల రోజులుండగానే రూ.45.75 కోట్ల ఆస్తిపన్నులను వసూలు చేశారు. మార్చి నెలాఖరు వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ఇప్పటికే 84.16 శాతం పన్నులు వసూలు చేసి గ్రేటర్‌లోనే తొలి సర్కిల్‌గా నమోదైనట్లు తెలుస్తోంది. మరో రూ.8.61 కోట్లను వసూలు చేస్తే టార్గెట్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం

90 శాతం నోటీసులిచ్చాం..



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఎనిమిది డివిజన్లలో 21723 మంది పన్నులు చెల్లించకుండా కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో ఉన్నతాధికారుల సూచన మేరకు 90 శాతం అంటే 19550 మందికి రెడ్ నోటీసులు జారీ చేశాము. వారిలో కొంత మంది పన్నులు చెల్లించారు. మార్చి 31వ తేదీ లోపు ప్రతి ఒక్కరు ఆస్తిపన్ను చెల్లించాలి. పన్నులు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసేందుకూ వెనుకాడేదిలేదు.

-నర్సింహ, డీసీ

ప్రగతీనగర్ డంపింగ్ యార్డ్ పరిశీలన

- పెనిక్స్ కంపెనీ పూర్తి కాగితాలు సమర్పించాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

నిజాంపేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం ప్రగతీనగర్‌లో పర్యటించారు. నిజాంపేట్ కార్పొరేషన్‌ను ఆనుకొని ఉన్న డపింగ్ యార్డ్, గ్రేవ్ యార్డ్‌ను, అంబీర్ చెరువును ఆయన పరిశీలించారు. 2023లో పినిక్స్ కంపెనీ ప్రస్తుతం (ఎక్స్ఎల్) పాపర్టీ వారి డంపింగ్ స్థలం మాదేనని సర్వే నంబరు 57లోకి వస్తుందని సుప్రీమ్ కోర్టు తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ డంపింగ్ యార్డ్, గ్రేవ్‌యార్డ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు హైడ్రా కమిషనర్‌కు పలు మార్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ స్వయంగా ప్రగతీనగర్‌ను సందర్శించి డంపింగ్ యార్డ్, గ్రేవ్ యార్డ్, అంబీర్ చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా సర్వే నంబరు 57ను కూకట్‌పల్లిలో చూపిస్తూ, గతంలో దేశ్‌పాండే ఎక్స్‌లో ప్రాపర్టీ సంస్థ గాజులరామారం సర్వే నంబర్ 307లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, సరైన అనుమతులు లేకుండా కొండలను చదునుచేశాడనే విషయాన్ని కూడా హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఆ నిర్మాణ దారులకు ఉన్న అనుమతులను కూడా పరిశీలించడంతో పాటు పూర్తిస్థాయి ఆధారాలు సేకరించిన తరువాత చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు. ఆ నిర్మాణ సంస్థ కాపాలదారులను పిలిచి దీనికి సంబంధించిన పూర్తి కాగితాలు హైడ్రా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో హైడ్రా అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు ఆకుల సతీష్, జస్వంత్, డాక్టర్ రాజు, అరుణ్‌రావులు ఉన్నారు.



ప్రగతీనగర్‌లో డంపింగ్ యార్డ్, గ్రేవ్‌యార్డ్ స్థలాలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్



జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులు, విద్యార్థులు

వీఎన్ఆర్ వీజేఐఈటీలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం

నిజాంపేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని వీఎన్ఆర్ వీజేఐఈటీలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలను కళాశాలలో నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఎస్ఐఆర్, ఐఐసీటీ సంస్థలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీధర్ పాల్గొని వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం శాస్త్ర నవ కల్పన రంగాల్లో భారత యువతను అంతర్జాతీయ నాయకత్వానికి సన్నద్ధులను చేయనున్న అన్న అంశంపై ప్రశంగించారు. ఐఐసీటీ నిర్వహిస్తున్న వివిధ పరిశోధనలు గురించి ఇప్పటికే పూర్తియై, మనుగడలో ఉండి సేవలందిస్తున్న పలు ప్రాజెక్టుల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు సీడీ నాయుడు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అశోక్, ఆచార్య డాక్టర్ సి. జోత్స్న, ఇస్రో విశ్రాంత శాస్త్ర వేత్త ఎం. సత్యనారాయణ ప్రశంగించారు. సీవీ రామన్ 1928లో ఇదే తేదీన కనుగొన్న రామన్ ఎఫెక్ట్‌ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న నేషనల్ సైన్స్ డే సందర్భంగా కళాశాలలో పోస్టర్ ప్రదర్శన, పరిశోధన పత్ర సమర్పణ, సాంకేతిక నమూనాల ప్రదర్శన వంటి విభాగాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు ఈ సందర్భంగా బహుమతులను ప్రదానం చేశారు.



పదవీ విరమణ పొందిన వెంకటరమణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు నిత్యానందారావు

తెలుగు యూనివర్సిటీ గ్రంథ పాలకుడు పదవీ విరమణ

నిజాంపేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి తెలుగు యూనివర్సిటీ కేంద్ర గ్రంథాలయానికి ఇన్‌చార్జి లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న బి. వెంకటరమణారెడ్డి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు రావాల్సిన ఆర్థిక లాభాలను, యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందారావు అందజేసి శాలువా, మెమొంటలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిత్యానందారావు మాట్లాడుతూ వెంకట రమణారెడ్డి విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను యూనివర్సిటీ గుర్తుంచుకుంటుందన్నారు. ఉద్యోగ పదవీవిరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాదు కొత్త జీవితానికి ఆరంభం అని అన్నారు. ఇప్పటి వరకు సంస్థకు సమయం కేటాయించిన వెంకటరమణారెడ్డికి తన వ్యక్తిగత అభిరుచులకు, కుటుంబానికి మరింత సమయం కేటా యించుకునే అవకాసం ఉంటుందన్నారు. పదవీ విరమణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆర్థికాధికారి వెంకటేశ్వరరావు, రింగ్ రామ్మూర్తి, ఉద్యోగ సంఘనాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



కర్ణకుమార్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మిషన్ స్విచ్‌ను ఆన్‌చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ లావణ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ బోయగూడకు చెందిన బండి కర్ణాకుమార్(41) సుభాష్ నగర్‌లోని మయూరి అసోసియేట్స్ కంపెనీలో మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కంపెనీ వద్దే ఉంటాడు. ఫిబ్రవరి 28న రోజు మాదిరిగానే కంపెనీలో పేపర్ ఫోల్డింగ్ మిషన్ బటన్‌ను ఆన్‌చేస్తుండగా కర్ణకుమార్‌కు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయాడు. గమనించిన తోటి కార్మికులు సమీపంలోని రామారావు ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుని తమ్ముడు తరుణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.



ఆటో డ్రైవర్లకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ సీఐ నాగరాజు

ఆటోలకు నాలుగు దిక్కులా నంబర్ ప్లేట్స్ ఉండాలి

- అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజ్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆటోలకు నాలుగు దిక్కులా నంబర్ ప్లేట్స్ ఉండాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజ్ అన్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంపల్లిలో నంబర్ ప్లేట్స్, డ్రైవర్లకు డ్రెస్సులు లేని ఆటోలపై శుక్రవారం ప్రత్యేక డ్రైవ్‌ను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబరు ప్లేట్స్ లేని యూనిఫామ్ ధరించని 45 మందికి, 4 వైపులా నంబరు ప్లేట్స్ లేని ఆటోలపై జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు సీఐ నాగరాజు ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ప్రశాంత్‌రెడ్డి, సీహెచ్ నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సెంట్రల్ పార్కు రెసిడెన్షియల్ సభ్యులు

'పార్కులో మురుగునీటి వ్యవస్థను మెరుగుపర్చాలి'

పేట్‌బషీబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కొంపెల్లి పురపాలక సంఘంలోని సెంటర్ పార్కులో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని మురుగునీటి వ్యవస్థను పునర్మించాలని కమిషనర్ కృష్ణారెడ్డికి పార్కు రెసిడెన్షియల్ చైర్మన్ సుధాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సెంటర్‌పార్కులో ఉన్న డాక్టర్ వాటర్ ప్లాంట్ పక్కనే ఉన్న స్థలం కబ్జా కాకుండా కాపాడాలని, మురుగునీటి పైపులైను వ్యవస్థను మెరుగుపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఆకుల సతీష్‌ను దుర్భాషలాడిన నలుగురిపై కేసు

దుండిగల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 453, 454లో స్థలం ఆక్రమణకు గురవతుందని, దానిని కాపాడాలని ఆకుల సతీష్ పలుమార్లు మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదుచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన మహేష్ యాదవ్, ఆయన సోదరుడు బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి శేఖర్‌యాదవ్‌లు ఫిబ్రవరి 17న సాయంత్రం 4 గంటల సమయంలో ఆకుల సతీష్‌కు ఫోన్ చేసి బెదిరించారు. ఆకుల సతీష్ తల్లిని, భార్యని నోటికి వచ్చినవిధంగా దుర్భాషలాడుతూ నిన్ను చంపేస్తాం, నీ అంతు చూస్తాం అని బెదిరించారు. ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరించారు. ఇదే విషయమై ఆకుల సతీష్ అదే రోజు బాచుపల్లి పోలీసులకు ఫోన్‌లో రికార్డు అయిన ఆధారాలతో సతీష్ ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై బాచుపల్లి పోలీసులు ఈ ఇద్దరితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు కోసం కోర్టునుంచి లీగల్ ఒపినీయన్ తీసుకొని, కేసు నమోదు చేసినట్లు బాచుపల్లి సీఐ తెలిపారు.



- చెరువులో కొంగల సందడి

ఎండాకాలం సమీపించడంతో చెరువులు, కుంటల్లో నీరు అడుగంటి పోతున్నాయి. చేపలు, పురుగుల వేట కోసం నీటి మడుగుల వద్ద కొంగలు చేరాయి. ఈ కనువిందు దృశ్యం జీడిమెట్ల వెన్నెలగడ్డ చెరువులో శుక్రవారం చూపరులను కనువిందు చేసింది.

-పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాల్‌రెడ్డినగర్‌లోని సురేందర్‌రెడ్డి గార్డెన్స్ వెనకాల తాగునీటి పైప్‌లైన్ పగిలి రోడ్డుపై పారుతున్న తాగునీరు అనే శీర్షికతో ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం పగిలిపోయిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

భగత్‌సింగ్‌నగర్‌లో అక్రమ నిర్మాణాల పరిశీలన



భగత్‌సింగ్‌నగర్‌లో ప్రభుత్వ స్థలంలో వెలిసిన నిర్మాణాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం చింతల్ డివిజన్ పరిధిలో సర్వే నంబర్ 155 ధోబీఘాట్ "భగత్‌సింగ్‌నగర్‌లో భూ కబ్జా, రూ.6 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం స్వాహా" అనే శీర్షికతో ఫిబ్రవరి 25వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్‌రావు కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునరావు, సర్వేయర్ జ్యోతితో కలిసి భగత్‌సింగ్‌నగర్‌లో కబ్జాకు గురైన స్థలాన్ని సందర్శించారు. సదరు స్థలంలో వెలిసిన నిర్మాణదారుల వివరాలు సేకరించాలని, పూర్తిగా సర్వే చేసి వివరాలను ఇవ్వాలని మండల రెవెన్యూ అధికారులను ఆర్డీఓ ఆదేశించినట్లు డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్‌రావు తెలిపారు. జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారితో సర్వే చేయిస్తామని, సర్వే చేసిన తర్వాత ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు

రోడ్డు పక్కన చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. మాణిక్యనగర్ శివాలయం నుంచి చింతల్‌కు వెళ్లే రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను వేయడంతో ఈ ప్రాంతం దుర్గంధంగా మారింది. నాలుగు రోజులుగా చెత్త కుప్పలు ఇలాగే ఉన్నాయని, దుర్వాసన వస్తుందని సమీపంలోని స్కూల్ చిన్నారులు, కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్త కుప్పను తొలగించాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం జీడిమెట్ల ఫేజ్-4లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ ఈఎస్ఆర్. కృష్ణ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా అదనపు లైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సృజనా వెల్ఫేర్ సభ్యులు

కాలనీ అభివృద్ధికి కృషిచేస్తా : ఎమ్మెల్యే

పేట్‌బషీబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాలనీ అభివృద్ధికి, సంక్షేమ సంఘం సభ్యులకు నా మద్దతు ఎప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్‌లోని మైసమ్మనగర్-బి సృజనా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు జీడిమెట్ల దండమూడి ఎన్‌క్లేవ్‌లో ఆయన కార్యాలయంలో కలిసి స్థానిక సమస్యలను వివరించారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సంక్షేమ సంఘం సభ్యులు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు బస్వప్ప, ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, కార్పోరేటర్ జగన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్ పాల్గొన్నారు.



చౌరస్తాలో అడ్డదిడ్డంగా వెళుతున్న వాహనాలు

ప్రమాదకరంగా కైసర్‌నగర్ చౌరస్తా మూలమలుపు

గాజులరామారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఏర్పాటు చేసిన మూల మలుపు ప్రమాదకరంగా మారింది. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్ చౌరస్తాలో ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రగతినగర్, నిజాంపేట్ నుంచి దుండిగల్, బౌరంపేట వైపు నుంచి కైసర్‌నగర్ చౌరస్తా మీదుగా గాజులరామారం వచ్చేందుకు వాహనదారులు ఈ యూటర్న్ నుంచే రావాల్సి ఉంటుంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా భారీ వాహనాలు గాజులరామారంలో ఉన్న క్వారీ గుంతలను పూడ్చేందుకు వస్తుంటాయి. ఇదే క్రమంలో గతంలో ఒకటిప్పరు. ట్రాక్టర్ ఢీకొని డ్రైవర్లు ఇద్దరికీ గాయాలైనాయని, ద్విచక్ర వాహనదారుడు దుండిగల్ నుంచి ప్రగతినగర్ నుంచి నిజాంపేటకు వస్తుండగా చౌరస్తాకు రాగానే వెనుక నుంచి వచ్చిన కారు ద్విచక్ర వాహనదారుడుని ఢీకొట్టడంతో అతని కాలు విరిగింది. ఇలా నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌ని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా త్వరలోనే ఈ మూలమలుపును మూసివేసి, ముందు నుంచి యూటర్న్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నేడు దుండిగల్‌కు ఎంపీ ఈటల రాజేందర్ రాక

దుండిగల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలో గతంలో సర్వే నంబరు 453, 454లో రైతులకు కేటాయించిన భూములను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడానికి నేడు దుండిగల్ గ్రామానికి 12 గంటల సమయంలో ఎంపీ ఈటల రాజేందర్ వస్తున్నట్లు రైతులంతా సిద్ధంగా ఉండాలని బీజేపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.